## గిరిధర్ వాణి సత్యవర్ష


**ప్రచురణకర్త : ముద్రించువారు**

**శ్రీ బి. గిరిధర్ సింగ్**

గిరిధర్ వాణి సత్యవర్ష
9-62-77, డ్రైన్ స్ట్రీట్,
ఇస్లాంపేట, విజయవాడ -1
ఫోన్ : 0866 - 3294745

సంప్రదించవలసిన నెంబర్ :
08645 - 273373


### ఈ సంచిక ప్రాప్తిస్థానము


**Copy Rights Reserved**


**ప్రింటింగ్ చార్జ్ : ₹30**
పోస్టేజీ అదనం


## శ్రీ బి. గిరిధర్ సింగ్,

**గిరిధర్ వాణి సత్యవర్ష 9-62-77,**

**ఇస్లాంపేట, విజయవాడ -520 001. ✆ : 0866-3294745, 6545745**

**గిరిధర్‌వాణి ఆనంద నందనం, తాడేపల్లి, ఫోన్ : 0866 - 3294745**

**website : www. appgv.org**

**email : info @ appgv.org** **appgv.email @ gmail.com**

# ముందుమాట

లోక కళ్యాణాన్ని కోరుకునే "గిరిధర్ వాణి" ఆ పని చేయటానికి "గిరిధర్‌వాణి ఆనందనందనం" ను ఏర్పాటు చేసింది. ఈ ఆనంద నందనం విజయవాడ సమీపంలోని తాడేపల్లి వద్ద కలదు. ఇచ్చట ప్రతి గురు, ఆది వారాలలో గిరిధర్‌వాణి సత్యవర్ష అనే కార్యక్రమం జరపబడుతోంది. ఈ సత్యవర్షలో ప్రతి జీవికి, జీవి గురించిన సత్యాలు తెలియచేస్తోంది గిరిధర్‌వాణి. జీవి అసలు ఏ పనిమీద జన్మకి వచ్చింది?

ఆ పనిని ఎలా విజయవంతంగా పూర్తి చేసుకోవాలి?

భగవంతుడు అంటే ఏమిటి?

భగవంతుడిని ఎలా ఆస్వాదించాలి?

భగవంతుడితో ఉంటూ సంసారంలో ఎలా మెలగాలి?

సమాజంలో ఎలా ప్రవర్తించాలి? సమాజంతో ఎలా ప్రేమగా ఉండాలి?

లాంటి అనేక భగవత్ విషయాలను, అందరికీ అర్థమయ్యేలా ఏ సాధనా లేకుండానే బోధిస్తోంది గిరిధర్‌వాణి. ఈ సత్యవర్షలో అనేకమంది తడిచి ఆనందిస్తున్నారు. ధన్యులు అవుతున్నారు. గిరిధర్‌వాణి వర్షించిన సత్యాలలోని కొన్నింటిని పుస్తకాల రూపంలో పొందుపరచటం జరిగింది. అందరూ వీటిని పదే పదే చదివి, అన్వయించుకుని, ఆనందించాలి అన్న ఉద్దేశంతోనే ఈ సత్యాలను పుస్తకరూపంలో వెలువరించటం జరుగుతోంది. వీటిని అందరూ చదువుతూ ఆనందిస్తూ తరించాలని కోరుకుంటూ....

–గిరిధర్‌వాణి ఆనందనందనం

# పుస్తక పరిచయం

"నేను" అనే దశ ప్రతి జీవికి అడుగడుగునా క్షణ క్షణం ఎదురు అవుతుంది. ఏ అడుగులో ఈ "నేను"ను ఎలా మలచుకోవాలో (handle చేయాలో) అందరికీ తెలియదు. గిరిధర్‌వాణి తమ ఆశ్రితులకు "నేను"ను ఏఏ దశలలో ఎలా మలచుకోవాలో ఎలా కాపాడుకోవాలో తెలియచూస్తూ చివరకు "నేను నేనుగా వుండటం" అనే స్థితికి ఎలా చేరాలో తెలియచేసారు. 16-10-2010 నుంచీ 18-10-2010 వరకు గిరిధర్ వాణి చేసిన ప్రసంగాల సారాంశమే "అహము" అనబడే పుస్తక రూపంలో విడుదల చేయటం జరిగింది.

– గిరిధర్ వాణీ ఆనందనందనం.

# అహాము

## - నేనంటే నేనే

**మొదటి రోజు:-**

సమస్తాన్ని తనలోకలిగి వుండి సమస్తమూ నిండి వున్న మన యజమాని "తను తానుగానే" వుంటారు అని మనము అనేకసార్లు తెలుసుకున్నాము. అఖండ పరిపూర్ణ పరబ్రహ్మాను ఆశ్రయించిన ప్రతిజీవి కూడా "తను తానుగా" వుండగలిగే విధంగానే మలచబడుతోంది. మన యజమాని అనేక సందర్భాలలో అనేక రకాలుగా వ్యవస్థితం అవుతున్నప్పటికీ వారు నిలిచి వుండే స్థితి (Position) "నేను నేనుగా వుండటం" ప్రతిజీవి కూడా "నేను నేనుగా వుండటం" అనే స్థితికి ఎలా చేరగల్గుతుందో తెలుసుకోవాలి, దానికన్నా ముందు ఆ స్థితి గురించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలి.

"నేను నేనుగా వుండటం" అనే స్థితి ఏఏ దశలలో ఎలా నిలిచి వుంటుందో తెలుసుకుందాం. "మందిరం"ను ఎలా నిర్మించుకోవాలో మన యజమాని మనకు తెలియచేసారు, ఆ సందర్భంలో వారు శూన్యాన్ని మందిరానికి ఒక స్తంభంగా అభివర్ణించారు. శూన్యమంటే ఏవిధమైన ప్రభావాలకు గురికాకుండా వుండటమే అని తెలుసుకున్నాము. ఏ ప్రభావాలకు గురికాకుండా వుంటే ఓ మేరకు "నేను నేనుగా" వున్నట్లే. మందిరం గురించి తెలుసుకున్న ప్రతి జీవి భగవంతుని మందిరంగా మారాలని ఆశపడుతోంది కాబటట్టి ఇప్పుడు ఈ దశలో "నేను నేనుగా" వుండటం" అనే స్థితి గురించి తెలుసుకోవటం ఎంతో సముచితమైనకార్యము

సముచితమైన ఈ కార్యానికి శ్రీకారం చుట్టే ముందు మన మీద ఇంతటి శ్రద్ధను కనపరుస్తున్న యజమానికి కృతజ్ఞతలు తెలియ చేసుకుందాం. ఏ ప్రభావానికి గురికాకూడదు అన్న మాట మాత్రమే చెప్పి మనలను సాధనకు వదిలేయకుండా, ఏ ప్రభావానికి గురికాకుండా ఎలా వుండవచ్చో తెలియచేస్తున్న మన యజమానికి కృతజ్ఞతలు తెలియచేసుకుందాం. వారు నిలిచివుండే స్థితిని గురించి కూడా మనకు విశదీకరిస్తున్న వారి సహృదయానికి జైజైలు చెప్పుకుందాం.

ఏఏదశలలో ఏ ప్రభావానికీ గురికాకుండా "నేను"ను "నేను" లాగే ఎలా వుంచాలో తెలుసుకుందాం. ముందుగా నేను దశ సాధారణ జీవ లక్షణాల ప్రభావంకు ఎలా గురికాకుండా వుండాలో తెలుసుకుందాం. (భగవంతుడి గురించి తెలుసుకోవాలని లేదా తమ గురించి తాము తెలుసుకోవాలి అనుకొని ప్రయాణాన్ని ప్రారంభించిన జీవి యొక్క "నేను" గురించే చర్చించటం జరుగుతోంది).

"నేను" తొలిదశలో సాధారణ జీవి, ఈ జీవికి వున్న ముఖ్యమైన రెండు పనులు: 1. ముందుచేసిన కర్మ ఫలాలను అనుభవించటం 2. మరల తిరిగి కర్మ చేయటం. ఈ రెండు పనులను నిర్వర్తించే క్రమంలో "నేను" "నేనుగా" వుండలేకపోతోంది. ఈ రెండు పనులను ఎలా నిర్వర్తిస్తే వాటి ప్రభావం "నేను" మీదపడకుండా వుంటుందో చూద్దాం! ముందు కర్మఫలాలను అనుభవించేప్పుడు నేను నేనుగా ఎలా వుండవచ్చో తెలుసుకుందాం.

"నేను పుట్టింది నా గురించి తెలుసుకోవడానికి కానీ కర్మఫలాలు అనుభవించటానికి కాదు" అని ప్రతి జీవి గుర్తించాలి. అప్పుడు "నేను"

తాను జీవినే అనే నితాంత భ్రమ నుంచీ బయటపడుతుంది లేదంటే కర్మానుసారంగా చెడు జరిగినప్పుడు నిరాశలో కూరుకుపోయి కర్మ నుంచీ తప్పించుకోవటానికి అనేక మార్గాలను ఆశ్రయిస్తుంది. (పూజలు, శాంతులు మొదలైనవి) కర్మానుసారంగా మంచి అనుభవిస్తున్నప్పుడు సంతోషంలో వుండిపోయి అహంకారిగా మారుతుంది ఆ సంతోషాన్ని పదే పదే పొందాలని ఆశిస్తుంది. కర్మలయొక్క చెడు ఫలాన్ని తప్పించుకోవటంలోను మంచి ఫలాన్ని ఆశించటంలోనూ నిమగ్నమైపోయిన "నేను" నికృష్టజీవిగా మారి పోతుంది.

ఇక్కడ ఈ స్థితిలో "నేనునేనుగా" వుండాలంటే : తాను యజమాని నుంచీ విడవడిన అంశను తిరితి యజమానినే చేరాల్సిన అంశను కాబట్టి యజమాని ప్రభావంలోనే వుండాలి గానీ ఏ ఇతర ప్రభావాలకూ గురికాకూడదని జీవి నిర్ణయించుకోవాలి. తన నిర్ణయాన్ని ప్రతి రోజూ గుర్తుచేసుకోవాలి. ఆ గుర్తును apply చేసుకోవాలి అంటే ఏదైనా విషయం ఎదురైనప్పుడు దానిని అనుభవిస్తూ దాని ప్రభావానికి గురి కాకుండా యజమాని ప్రభావంలో వుంటూ విషయాన్ని ఎదుర్కోవాలి. అప్పుడు అనుభవ పూర్వకంగా యజమాని ప్రభావాన్ని రుచి చూసిన "నేను" అశుభాలలో దఃఖితునిగా శుభాలలో సంతోషవంతుడిగా వుండక శుభాశుభాలను అంటక "నేను నేనుగానే" వుంటుంది.

కర్మఫలాలను అనుభవిస్తూ ''నేను'' నిరాశావాదిగా, అహంకారిగా, ఆశావాదిగా, మూఢ భక్తుడిగా, అదృష్టవంతునిగా, దురదృష్టవంతునిగా నీచునిగా, బహుగొప్పవానిగా మారిపోతుంది. ఈ ప్రమాదం నుంచీ బయట పడాలంటే "నేను" జీవిని కాదని గుర్తించడం, యజమాని ప్రభావాన్ని రుచి చూడటమే ఉపాయం యజమానిని వారి

ప్రభావాన్ని ఒప్పుకున్నప్పుడు కర్మ తనను తాకకుండా ఎలా వెళ్ళిపోతోందో "నేను" అనుభవించాలి. యజమాని ప్రభావానికి సాక్షిగా వున్న "నేను" మాత్రమే కర్మ ఫలభోగిగా మిగలక "నేను నేను గానే" వుంటుంది. (ఈ అనుభవాన్ని పొందేందుకే "ప్రసాదం" అన్న ఆహారంలో మొదటి సూత్రాన్ని పొందుపరచటం జరిగింది).

కర్మఫలభోగంతో పాటు జీవికి వున్న మరో లక్షణం కర్మ చేయటం, ఈ కర్మలను చేసే విధానంలో "నేను" అనేక రకాలుగా మారిపోతుంది. ప్రాపంచిక పరమైన కర్మలు చేసే విధానంలో "నేను" తండ్రిగా, తల్లిగా భార్యగా, భర్తగా, కొడుకుగా, ఉద్యోగిగా, సంపాదనా పరునిగా మారిపోతుంది. ఆధ్యాత్మిక పరమైన కర్మలు చేసే విధానంలో "నేను" భక్తుడిగా, భక్తాగ్రేశ్వరుడిగా, శిష్యునిగా, గురువుగా, దైవంగా మారిపోతోంది.

ప్రాపంచిక పరమైన మార్పులు రాకుండా వుండాలంటే బంధాలను అవగాహన చేసుకోవాలి. (ఏ బంధంలో ఎలా మసలుకోవాలో "ప్రేమ" అనే Book లో విశదీకరించబడింది). "నేను" ప్రాపంచికంగా ఏ ఇతర జీవిలతో సంబంధాన్ని కలిగి వుందో వారికి వారి యొక్క సహచరియైన "ప్రేమ" తోడు వుందని గుర్తుంచుకోవాలి. ఈ ప్రేమ ఆ జీవులను యజమాని దిశానిర్దేశంలో నడిపిస్తుందని గుర్తుంచుకోవాలి అప్పుడు "నేను" భాద్యతలలో ఇరుక్కుపోకుండా వుండి భాద్యతలను నెరవేరుస్తుంది. ప్రతి వారికీ ప్రేమ నిరంతర సహచరిగా వుంటున్నది అన్న విషయాన్ని "నేను" గుర్తిస్తేనే ప్రాపంచిక మార్పులకు గురికాకుండా కర్మ చేస్తూ కూడా "నేను నేనుగా" వుంటుంది.

ఆధ్యాత్మిక పరమైన మార్పులకు "నేను" గురికాకుండా

వుండాలంటే తనదైన సొంత అవగాహనతో తనదైన దివ్యత్వానికి పరిధిలు (limits / margins) వేయకుండా వుండాలి. అప్పుడు దివ్యత్వము దాని మూలము (ultimate source) యొక్క దిశానిర్దేశంలో దిన దిన ప్రవర్ధమానమై తన లక్ష్యానికి చేరువ అవుతూ వుండటంతో "నేను" దాని యొక్క సొంత అవగాహనతో సొంత లక్ష్యాన్ని ఏర్పర్చుకుని దానిని చేరటానికి సొంత మార్గాన్ని ఎంచుకుని జ్ఞానిగా, యోగిగా, సాధకునిగా, భక్తునిగా, భగవత్ ప్రేమికుడిగా భగవత్ అన్వేషకుడిగా మారిపోతుంది కానీ "నేను" "నేను" లానే వుండదు.

పైన పేర్కొన్న విధానాలను అవలంబించటం ద్వారా కర్మానుసరణలో పడి "నేను" ప్రాపంచికమైన ఆధ్యాత్మికమైన మార్పులకు గురి కాకుండా "నేను" లానే వుంటుంది. జీవలక్షణాలను సమగ్రంగా పరిశీలిస్తే రెండే కన్పిస్తాయి ఒకటి కర్మ ఫలభోగము రెండోది కర్మానుసారణ. ఏ ఇతర జీవలక్షణాలు (మంచితనం, మొండితనం, మూర్ఖత్వం, తెలివితేటలు మొదలైనవి) అయినా ఈ రెండు లక్షణాలను ఆధారంగా చేసుకుని ఏర్పడినవే కాబట్టి ఈ రెండులక్షణాల ప్రభావంలో పడకుండా వుంటే చాలు సమస్త జీవ లక్షణాల ప్రభావంలో పడనట్లే. అందుకనే యజమాని ఈ రెండు లక్షణాలనే జీవలక్షణాలుగా గుర్తించివాటి ప్రభావంలో పడకూడదని మనకి బోధించారు. వారు నేర్పిన మెళకువలను అనుసరిస్తూ "నేను" జీవలక్షణాల బారిన పడకుండా "నేను" లాగే వుండవచ్చు (God to God, let it work, Love అనబడే Books లో వెలువడిన విశేషాలు ఈ సంభాషణను అర్థం చేసుకోవటానికి మరింత సహకరిస్తాయి.)

రెండవ రోజు :-

"నేను" మొదటి దశలో జీవి కాబట్టి జీవ లక్షణాల బారిలో పడి ఏదో ఒకటి అయిపోకుండా "నేను" లాగానే ఎలా వుండాలో తెలుసుకున్నాం. "నేను" రెండవ దశలో భగవత్ తత్వంతో అలరారుతూ వుంటుంది కాబట్టి భగవత్ లక్షణాల ప్రభావంలో ఎలా పడకుండా వుండాలో తెలుసుకుందాం.

"నేను" జీవ లక్షణాల ప్రభావంలో పడలేదు పైపెచ్చు దివ్యత్వాన్ని వృద్ధికానిస్తోంది కాబట్టి పెరుగుతున్న ఆ దివ్యత్వం భగవత్ లక్షణాలను సంతరించుకుంటుంది. అలా సంతరించుకున్న లక్షణాలలో అతి ముఖ్యమైనది "మహిమ". "నేను" కు జరిగిపోయిన విషయాలకి కారణం, జరుగుతున్న విషయాలకు ఆధారం, జరగబోయే విషయాల సూచన తెలియబడుతూ వుంటుంది. దాంతో "నేను" జరిగిపోయిన విషయాలను ఆధారంగా చేసుకుని జరుగుతున్న, జరగాల్సిన విషయాలను సరిదిద్దే ప్రయత్నం చేసే ప్రమాదం వుంది. "నేను" జరిగిన విషయాలను విశ్లేషిస్తూ విశ్లేషకుడిగా, జరుగుతున్న విషయాలను నిర్దేశిస్తూ (Control చేస్తూ) శాసకుడిగా, జరగాల్సిన విషయాలను కట్టడి చేస్తూ మూర్ఖునిగా మారిపోతుంది. అయితే ఏవీ తన నిర్దేశం వలన జరగల్లేదని దానంతట అవి జరుగుతున్న విషయాలు ఎప్పుడైనా తను ఇచ్చే విశ్లేషణలకు, ఆదేశాలకు, ఆశీర్వాదాలకు సరిపోవడం అన్నది యాదృశ్చికమని "నేను" గమనించలేదు. శిఖరానికి చేరే రహదారి మధ్యలో నిల్చున్నప్పుడు కింద నడిచి వచ్చిన మార్గము పైన నడవల్సిన

మార్గము అటు మెట్లు ఇటు మెట్లు కనపడటం ఎంత సహజమో, జీవ లక్షణాలను దాటి శిఖరానివైపు పరుగిడుతున్న జీవికి ముందు వెనుకలు అవగతం అవ్వటం కూడా అంతే సహజము. అయితే అవగాహన అవుతున్న ప్రతి విషయానికీ ఆశ్చర్యపడి, మురిసిపోయి, మైమరచి పోయి "నేను" దైవస్వరూపిగా మారకూడదు.

"నేను"ఇతరులను ఉద్ధరించలేదు అంటేఇతరులను వారి కర్మఫలాల బారి నుంచీ తప్పించలేదు. ఏ జీవికి ఆ జీవి కర్మ ఫలాల బారి నుంచీ అవగాహనతో బయటపడాల్సిందే తప్ప "నేను" ఏమీ చేయలేదు. అలాంటప్పుడు "నేను" ఇతరులకు past, future, present ల గురించి (భూత, భవిష్యత్ వర్తమానాల) విశ్లేషిస్తూ వాటిని మార్చే విఫల ప్రయత్నం చేయటం ఎందుకు? ఇతరులకు బోధించడానికి, ఆశీర్వదించటానికి వారి యజమాని వారికి వున్నారు కదా! "నేను" ఎందుకువ్యాపారంలో చిక్కుకోవడం? దీని వల్ల "నేను" నిజం కాని మహిమలో ఇరుక్కుపోతుంది. నిజం కాని మహిమ అని ఎందుకు అంటున్నామంటే ఎవరూ దేనిని సృష్టించలేరు నాశనం చేయలేరు జరగాల్సింది ఆపలేరు ఆగినదానిని జరపలేరు ఇవి జరిగాయంటే already జరగాల్సినవి కాబట్టే జరిగి వుంటాయి అవి మన మాటకు యాదృశ్చికంగా match అయి వుంటాయి.

"నేను" ను ఈ నిజం కానీ మహిమ నుంచీ ఎలా కాపాడటం అంటే: "నేను" తనకు త్రికాల విషయాలు తెలియబడటం అనేది కేవలం alert గా వుండటానికే అని గుర్తించాలి. వెనకాల పడిలేచిన గొయ్యి

ముందు దారిలో వున్న గొయ్యి కనపడుతున్నాయి అంటే కేవలం "నేను" వాటిలో పడకుండా తనకు కలుగుతున్న **స్వీయ రక్షణ (self protection)** గా "నేను" గుర్తించాలి. "నేను"కు కలుగుతున్న అవగాహన అంతా "నేను"కు **స్వతంత్రాన్ని** కలిగించేందుకే అని గుర్తించాలి. ఈ అవగాహన లేకపోతె "నేను" తిరిగి జీవలక్షణాలలో పడే ప్రమాదం. అలాగే ముందు ఎదురయ్యే లక్షణాలలో పడే ప్రమాదం వుంది అని "నేను" గుర్తించాలి. సమస్తమూ తేటగా అవగతం అవ్వడమును "నేను" మహిమగా గుర్తించి నిలుపుకుని నిలిచిపోకూడదు ఆ అవగాహనను ఉపయోగించుకుని స్వతంత్రను పొందాలి అని "నేను" గుర్తించాలి. నిజమైన భగవత్ లక్షణం మహిమ కాదు స్వతంత్రత అని "నేను" గుర్తించాలి.

ఇప్పుడు "నేను" స్వతంత్రతలో కూడా పడిపోకుండా చూడాలి ఎందుకంటే స్వాతంత్ర్యాన్ని అనుభవించటానికి "నేను" అలవాటు పడినా ఇంక ఎదగలేక స్వతంత్రురాలిగా మిగిలిపోతుంది. అలా జరగకుండా వుండాలంటే "నేనునేను"గా వుంటూనే యజమాని చిత్త ప్రకారమూ వుండాలని జీవి గుర్తుంచుకోవాలి. తెలిసింది కొంతే వుంది తెలియాల్సింది కొండంత వుంది అది తెలుసుకుని ముందుకు సాగాలంటే యజమాని అవసరం ఎంతైనా వుందని "నేను" గుర్తించి యజమాని ప్రభావంలో వుండటానికే ఇష్టపడాలి. స్వతంత్రాన్ని బాగా మరిగిన "నేను" యజమానిని ఒప్పుకోలేదు వారి విధానాన్ని నోరార కీర్తించలేదు, ఎంతసేపు యజమానికి సలహా ఇస్తూ, విశ్లేషిస్తూ, తీర్పు

చెప్తూ చివరికి యజమానినే విరోధిగా శత్రువుగా భావిస్తుంది కాబట్టి ఈ ప్రమాదాన్ని గుర్తించి "నేను" ఎప్పుడూ యజమానిని గుర్తించి ఒప్పుకుని నోరారా స్తుతిస్తూవుండాలి. అప్పుడు "నేను" స్వతంత్రానికి అలవాటు పడక యజమానికి అలవాటు పడుతుంది తద్వారా స్వాతంత్ర్యాన్ని యజమానిని ఇద్దరినీ కలిగి వుండి మరీ "నేను" లాగానే వుంటుంది.

ఇలా "నేను" నిజం గాని మహిమను భగవత్ లక్షణంగా భావించి మహిమాన్వితుడిగా మారిపోదు. స్వతంత్రాన్ని నిజమైన భగవత్ లక్షణంగా గుర్తించిన "నేను" దానిని కలిగి వుండి కూడా తిరిగి యజమానిని గుర్తించి ఒప్పుకుని కీర్తించి స్వాతంత్ర్య ప్రభావంలో పడకుండా "నేను" లానే వుండగలదు. యజమాని దీనిని మనకు బోధపరచక పోతే ఎందరో మహిమాన్వితులుగా మారిపోతారు కానీ "నేను" గానే వుండరు. ఆశీర్వదించటం, ఉద్ధరించటం, తీర్చిదిద్దటం లాంటి వ్యాపారాలలో ఎందరో మునిగిపోతారు. యజమాని బోధ ద్వారా అనేకులు స్వాతంత్ర్యాన్ని, స్వీయ రక్షణను, యజమానినీ కలిగి "నేను" గానే వుంటారు.

భగవంతుడు స్వతంత్రుడు, స్వాతంత్ర్యమే భగవత్ లక్షణం, స్వాతంత్ర్యమే భగవంతుని మహిమ.

**మూడవ రోజు :-**

"నేను" జీవ లక్షణాల బారిన పడలేదు తద్వారా భగవత్ తత్వాన్ని పొందింది. భగవత్ లక్షణాలను అవగాహన చేసుకుంది తద్వారా స్వాతంత్ర్యాన్ని పొందింది స్వీయ రక్షణ అలవర్చుకుంది, అయినా "నేను" లానే వుంది. పైపెచ్చు దివ్యత్వము మరింత వేగాన్ని పుంజుకుని వృద్ధి పొందుతుంది. ఇప్పుడు "నేను"కు అనేక నిజ లక్షణాలు ఏర్పడతాయి. "నేను" ఆ నిజ లక్షణాల ప్రభావంలో కూడా పడకూడదు. ఆ నిజలక్షణాలు, వాటి ప్రభావం నుంచీ బయట పడటం రెండూ తెలుసుకుందాం!

ఈ నిజ లక్షణాలలో మొదటిది "సహజత్వము" సహజంగా వుండటం ఎంత నిజమో భగవంతుని ఆదేశమైతే అసహజంగా వుండటమూ అంతే నిజం, "నేను" సహజంగా వుండటానికి అలవాటుపడిపోతే భగవంతుని ఆదేశం ప్రకారం అసహజంగా వుండలేక పోతే యజమాని చేతిలో పనిముట్టులాగా వుండలేదు తద్వారా యజమాని స్పర్శను ఆస్వాదించలేదు. ఉదాహరణకు ఒక కఠినాత్ముడికి భగవంతుని క్షమను తెలియచేయటం యజమాని ఉద్దేశం అయి వుంది అనుకుందాం. వాడికి విషయాన్ని తెలియచేయటానికి ఒక సాక్షి అవసరమైంది అనుకుందాం, ఆ సాక్షి గతంలో తనను ఎన్ని సార్లు భగవంతుడు క్షమించి రక్షించాడో ఎలుగెత్తి చెప్పాల్సిన తరుణం అది ఆ సాక్ష్యానికి కఠినాత్ముడి హృదయం మారుతుంది అలాంటప్పుడు ఆ సాక్షి నేను గతాన్ని వదిలేసాను నేను సహజంగా వుంటున్నాను గతంలోకి వెళ్ళడం అసహజం నేను వెళ్ళను అంటే యజమాని మరో సాక్షిని ఎంచుకోవాల్సి వస్తుంది. యజమాని తయారు చేసుకున్న వస్తువు వారి

పనికే వాడబడటానికి వెనుకాడుతోంది. యజమాని తయారు చేసుకున్న వస్తువు జీవి దానిని యజమాని ఏ పనికైనా వాడొచ్చు. యజమాని పనంటేనే నిజం దానిలో ఉచ్ఛనీచాలు వుండవు. యజమాని ఆదేశించిన పనిలో ఆ పని ప్రభావం కూడా పడకుండా ఆయనే రక్షిస్తారన్న ఇంకితం "నేను"కు లేకపోతే నేర్చుకున్న విషయమే "నేను"కు యజమానికి మధ్య అడ్డుగా వుంటుంది. కాబట్టి "నేను" సహజంగా వుండాలి యజమాని ఆజ్ఞ మేరకు ఆయన ఇష్ట ప్రకారం వుండాలి.

మరో నిజలక్షణం సర్వపరిపూర్ణం. "నేను" సమస్తాన్ని కలిగి వున్నాను అని నేను ప్రవర్తిస్తే ఆ సమస్తమే భారమై పోతుంది. మరో నిజలక్షణం సర్వాతీతము. "నేను" సర్వాతీతుడిని అని ప్రవర్తిస్తే సర్వంలో నిండి వున్న భగవంతుడికి కూడా అతీతం అయిపోతుంది. సర్వంలో వున్న భగవంతుడిని కాక పోతే నిజస్థితిలో వున్న భగవంతుడిని చూస్తాను అని "నేను" అనుకుంటే పొరపాటే! ఎందుకంటే నిజస్థితిలో తను తానుగా వున్న భగవంతుడూ సర్వాతీతుడే ఆయనక ఈ "నేను" ను అంటదు కదా! కాబట్టి సర్వ పరిపూర్ణంలో మాత్రమే వుంటే అతీతంగా వున్న భగవంతుడు "నేను" కు అర్థం కాడు అలాగే సర్వంలో భగతంతుడితో పాటు వున్న ఇతర విషయాలు అంటే ప్రమాదం వుంది. అలాగే సర్వాతీతంలో వుంటే నిండా అన్నింటా వున్న భగవంతుడిని "నేను" దర్శించలేదు. దీనికి ఉపాయం సర్వంలో వున్న భగవంతుడిని దర్శిస్తూ సర్వపరిపూర్ణంగా వుంటూ కానిది ఎదురైతే ఠక్కున సర్వాతీతం అవుతూ, సర్వాతీతం లోనుంచి తిరిగి సర్వపరిపూర్ణమవుతూ వుండటాన్ని "నేను" అలవర్చుకోవాలి.

చైతన్యాన్నే కలిగి మౌనాన్ని మరచిపోకూడదు, మౌనంగానే

వుంటూ చైతన్యాన్ని కోల్పోకూడదు. ఇవన్నీ మార్గంలోని విశేషాలుగానే "నేను" గుర్తిస్తే వాటికి లొంగి ఆగిపోదు. ప్రయాణం ఇంకా వుంటుందని "నేను" గుర్తిస్తే ఏ లక్షణానికి అలవాటు పడదు. మందిరంగా జీవిని మలచిన యజమాని మయం చేసారు కానీ మందిరంగానే "నేను"ను నిలుపలేదు. దీనిని బట్టి "నేను" అవగాహన పర్చుకోవాల్సినది ఏది పొందినా నేను నేనుగానే వుండాలి అన్న నిజం.

ఇలా "నేను" నిజలక్షణాలను కలిగి వాటి ప్రభావంలో వుండక "నేను" గానే వుంటుంది. ఇక "నేను"కు ఒక స్వలక్షణంవుంది అదే దివ్యత్వము. ఈ దివ్యత్వము (divinity) రోజు రోజు పెరుగుతూ వుంటుంది "నేను"కు పనిచేసి పెడుతూ వుంటుంది సందర్భానుసారంగా! ఈ దివ్యత్వపు ప్రభావంలో కూడా "నేను" పడకూడదు. దివ్యత్వము యజమాని సొత్తు యజమానితో link కలిగి వుంది అందుకే అది ఆగక వృద్ధి చెందుతోందని "నేను" గుర్తించాలి. యజమాని సొత్తులో వేలుబెట్టకూడదని "నేను" గుర్తించాలి. దివ్యత్వము యజమానితో link లో వుంది అంటే యజమానిని కలిగి వుంది, యజమానిని కలిగి వున్న ఎవరిపై పెత్తనం చేయకూడదు వాడుకోకూడదు అని "నేను" గుర్తించాలి. అప్పుడు "నేను" దివ్యత్వాన్ని వాడుకుంటూ పెత్తనం చేస్తూ దివ్యత్వపు ప్రభావంలో పడదు.

ఇలా "నేను" జీవలక్షణాలు, భగవత్ లక్షణాలు, నిజ లక్షణాలు, స్వలక్షణాల బారిన పడకుండా వుంది. ఏ ప్రభావానికి లొంగని "నేను" "నేను" లానే వుంది. ఇలా "నేను" "నేను" లానే వుంది. ఇలా "నేను" గుర్తించింది. అలా వుంటూ కూడా యజమాని చిత్త ప్రకారం వుండటం యజమానిపై తనకున్న ప్రేమగా "నేను" గుర్తించింది. ఇలా "నేను"

తన ప్రేమను, సత్యాన్ని గుర్తించి వాటినే track గా వేసుకుని వాటి మధ్యనే నడుస్తూ "నేను" గానే వుంటోంది.

ఈ విషయాలన్నీ "నేను"కు తెలిసాయంటే "నేను" సాక్షిమాత్రమే కాదు, సాక్ష్యాతీతంగా కూడా "నేను" వుంది. అతి రహస్యమైన అనుభవాలకు ఆస్వాదనలకు "నేను" సాక్ష్యాతీతంగా కూడా వుంది. అందుకే "నేను" గురించిన అనేక విషయాలు "నేను"కు మాత్రమే తెలుసు. అందుకే ఎప్పుడూ ప్రయాణాన్ని ఎప్పుడూ ఆపకూడదు సత్యము, ప్రేమ అనే tracks మీద నేను నడుస్తూ వున్నప్పుడు ఇంకెన్నో విషయాలు అవగాహనకు రావచ్చు.

ఈ దశలో "నేను" కర్తకాదు, ఫలభోగి కాదు అంటే జీవి కాదు! "నేను" భ్రమతో కూడిన మహిమాన్వితుడిని కాను అంటే భగవత్ తత్వాన్ని కాను స్వతంత్రుడిని అలాగని స్వాతంత్ర్యానికి బానిసను కాదు అంటే ''నేను'' భగవత్ తత్వాన్ని మాత్రమే కాదు! ''నేను'' ఇంకాయజమానిని కలిగి వున్నాను కాబట్టి యజమానిని కాను! "నేను" కేవలం మందిరాన్నే కాదు అలాగని మందిర రహితుడినీ కాను, "నేను" సర్వపూర్ణుడిని మాత్రమేకాదు. "నేను" చైతన్యాన్ని మాత్రమే కాదు, "నేను" మౌనాన్ని మాత్రమే కాదు, "నేను" ప్రేమని మాత్రమే కాదు, "నేను" సత్యాన్ని మాత్రమే కాదు. నేనంటే నేనే! అదే "నేను" యొక్క సత్యము అయినా యజమాని చిత్త ప్రకారం వుండటం "నేను" యొక్క ప్రేమ, సత్యము, ప్రేమల నడుమన వున్న "నేనంటే నేనే" అదే అహాము!

**అఖండపరిపూర్ణ పరబ్రహ్మకు జై!**

**- గిరిధర్ వాణి ఆనంద నందనం**